నిధులు మంజూరు చేయాలి

కందుకూరు, ఆగస్టు 2 : మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని కోరినట్లు తెలిపారు. కందుకూరు మండలానికి వచ్చిన సందర్భంగా ఆయన పుష్పగుచ్ఛం అందజేసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. మండలానికి వంద పడకల ఆసుపత్రితో పాటు, శ్రీశైలం, హైదరాబాదు, జాతీయ రహదారిని ఆరులేన్ల రోడ్డు ఏర్పాటుకు కృషి చేయాలని, ప్రతి గ్రామ పంచాయతీకి రూ. 25 లక్షలు మంజూరు చేయాలని, మండలంలో ఉన్న ఆర్‌వో జోన్‌ను ఎత్తివేయాలని ఆయనను కోరినట్లు తెలిపారు.

మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను మండలంలో గల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టరు సత్తినేని వెంకట్‌రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సంక్షేమానికి నిధులు కేటాయించాలి

బడంగ్‌పేట, ఆగస్టు 2: గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం బ్రాహ్మణుల అభివృద్ధికి పెద్దపీట వేసిందని బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంగు రాఘవరావు అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమానికి రూ.100 కోట్లు కేటాయించిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమానికి రూ.200 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బ్రాహ్మణుల సంక్షేమానికి రూ.50 కోట్లు ప్రకటించడం జరిగిందన్నారు. బ్రాహ్మణుల పిల్లలకు విదేశీ విద్య కోసం వివేకానంద ఓవర్సీస్ స్కీం ద్వారా స్కాలర్ షిప్ ఇవ్వాలన్నారు. పది జిల్లాలలో బ్రాహ్మణ భవనాలు ఏర్పాటు చేయాలన్నారు.

ధ్వజస్తంభం ప్రతిష్ఠకు ఆహ్వానం

చంపాపేట, ఆగస్టు 2: చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ క్రాంతి క్లబ్ ఆవరణలోని పోచమ్మ ఆలయ పునర్నిర్మాణం చేశారు. ఈ నెల 10న ఆలయ చైర్మన్ ఎరుకల విశ్వనాథ్ గౌడ్ ఆధ్వర్యంలో 11న నిర్వహించనున్న ధ్వజస్తంభం ప్రతిష్ఠ, బోనాల జాతర కార్యక్రమాలకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తూ శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఎల్బీనగర్ యూత్‌వింగ్ అధ్యక్షుడు రవిముదిరాజ్, అ పార్టీ సీనియర్‌నాయకులు చేగోని మల్లేశ్ గౌడ్, సదానంద్‌రెడ్డి, కమిటి సభ్యులు చీర తిరుమలేశ్, జగదీశ్‌గౌడ్, రాఘవేంద్ర, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న నాయకులు

ఆజంపురా సబ్ రిజిస్ట్రార్‌గా సంధ్యారాణి

మలక్‌పేట, ఆగస్టు 2: ఆజంపురా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్‌గా పటేల్ సంధ్యారాణి బాధ్యతలు చేపట్టారు. ఏడాది నుంచి సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న ఆనంద్ కల్వకుర్తికి బదిలీ అవ్వగా, ఆయన స్థానంలో ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన సంధ్యారాణి బదిలీపై ఇక్కడికి వచ్చారు. శుక్రవారం కార్యాలయానికి వచ్చిన సంధ్యారాణికి ఆనంద్ బాధ్యతలను అప్పగించారు. రిలీవ్ అయిన ఆనంద్‌ను కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో ఇన్నాళ్లు తనకు అన్ని విధాల సహకరించిన సిబ్బందికి ఆనంద్ కృతజ్ఞతలు తెలిపారు.

బ్రహ్మోత్సవాలు జయప్రదం చేయాలి

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, వజీర్ ప్రకాశ్ గౌడ్

ఎల్బీనగర్, ఆగస్టు 2 : కొత్తపేటలోని ప్రసన్న మహంకాళి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త, దేవాలయ కమిటీ చైర్మన్ వజీర్ ప్రకాశ్‌గౌడ్ కోరారు. శుక్రవారం కొత్తపేట ప్రసన్న మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త, వజీర్ ప్రకాశ్‌గౌడ్ వార్షిక బ్రహ్మోత్సవాలు, బోనాల జాతర బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దయానంద్ గుప్త మాట్లాడుతూ ప్రజలను చల్లగా కాపాడుతున్న ప్రసన్న మహంకాళి అమ్మవారి ఆలయ వార్షికోత్సవాలను ఘనంగా జరుపుకోవాలన్నారు. ఆలయ ట్రస్టు చైర్మన్ వజీర్‌ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు 7వ తేదీ నుంచి 9 వరకు నిర్వహిస్తున్నామని, బోనాల జాతర 11వ తేదీన జరుగుతుందని తెలిపారు. కాలనీల వాసులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. గ్రామ పెద్దలు వజీర్ బాలకృష్ణ గౌడ్, తోట శ్రీనివాస్ యాదవ్, రామ్మోహన్ గౌడ్, వజీర్ గోపీ గౌడ్, ప్రవీణ్ గౌడ్, చావా సత్య నాగ దుర్గ ప్రసాద్, రమేశ్ గౌడ్, నగేశ్‌గౌడ్, ప్రభాకర్ గౌడ్, వాసు గుప్త, యాదగిరి, కుమార్, బాలేందర్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతికి ప్రతీక బోనాలు

ఆర్కేపురం, ఆగస్టు 2 : ప్రాచీన పల్లె ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో గుర్తింపు పొందడం తెలుగు ప్రజలందరూ ఎంతో గర్వించదగ్గ విషయమని ఓజోన్ హాస్పిటల్ చైర్మన్, ప్రముఖ వైద్య నిపుణులు బీవీ సత్యసాయి ప్రసాద్ అన్నారు. శుక్రవారం కొత్తపేటలోని ఓజోన్ ఆసుపత్రిలో బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సత్యసాయి పాల్గొని మాట్లాడారు. బోనాల పండుగ ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని చెప్పారు. మేనేజింగ్ డైరెక్టర్ దీప్తి, ప్రముఖ వైద్యులు ఇంద్రసేనారెడ్డి, పూజిత, వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతును నొక్కలేరు

ఆర్కేపురం, ఆగస్టు 2 : అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రశ్నించే గొంతును నొక్కలేరని, సీఎం రేవంత్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రంలో రాక్షసనంద పాలన నడుస్తోందని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, ఆర్కేపురం డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆర్కేపురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు దొంగే దొంగ అన్నట్లుగా సబితాఇంద్రారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసి దిష్టిబొమ్మ దహనం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నిండు శాసనసభలో మహిళలను అగౌరపరిచి వారి పార్టీ నాయకులతో దిష్టిబొమ్మను దహనం చేయడం గతంలో ఎప్పుడు చూడలేదన్నారు. అధికారంలో ఉండి మహిళా ఎమ్మెల్యేలను అవమానించడం మంచిపద్ధతి కాదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలపై సబితాఇంద్రారెడ్డి అసెంబ్లీలో ప్రశ్నించినందుకే సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు టార్గెట్ చేస్తూ అవమాన పరిచారని అన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణలు చెప్పి అభివృద్ధిపై దృష్టిసారించాలని సూచించారు. అసెంబ్లీలో జరిగిన అన్యాయాన్ని ప్రజలకు తెలుపాలని స్పీకర్‌ను అడిగితే 4గంటల పాటు మైకు ఇవ్వకుంట నిలబెట్టడం దారుణమని దుయ్యబట్టారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సంక్షేమమే పనిచేస్తూ సబితాఇంద్రారెడ్డిపై ఆరోపణలు చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలకు జరిగిన అవమానం రాష్ట్రంలో ఏ ఆడబిడ్డకు జరగకుండా ఉండాలంటే కాంగ్రెస్ వాళ్లకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి అదృష్టం కొద్ది సీఎం పదవి దక్కిందన్నారు. శ్రీనివాస్ ముదిరాజ్, ఆకుల అరవింద్ కుమార్, కొండ్ర శ్రీనివాస్, సిద్దగోని వెంకటేశ్‌గౌడ్, జై శ్రీమన్నారాయణ, పెంబర్తి శ్రీనివాస్, నవీన్, అనురాధ, శంకర్ ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మురుకుంట్ల అరవింద్‌శర్మ

డంపింగ్ యార్డుల వద్ద చెత్తను తొలగించాలి

బాతుల చెరువు వద్ద చెత్త డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, ఆగస్టు 2 : డివిజన్‌లోని డంపింగ్ యార్డుల వద్ద చెత్తను రాంకీ సంస్థ ఎప్పటికప్పుడు తొలగించాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మార్నింగ్ వాక్‌లో భాగంగా హయత్‌నగర్ డివిజన్‌లోని బాతుల చెరువు వద్ద రాంకీ సంస్థ సిబ్బంది విధులను కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని పలుచోట్ల డంపింగ్ యార్డు వద్ద చెత్తను రాంకీ సిబ్బంది ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో పరిసర ప్రాంతాల్లో దుర్వాసన వెదజల్లుతుందన్నారు. వర్షాకాలం దృష్ట్యా చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేలా రాంకీ సంస్థ యాజమాన్యం చర్యలు చేపట్టేలా కోరారు.

తెలుగు వర్సిటీకి 'సురవరం' పేరు సమంజసం కాదు

మలక్‌పేట, ఆగస్టు 2: తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరుకు బదులుగా సురవరం ప్రతాప్‌రెడ్డి పేరును పెట్టాలని నిర్ణయించటం సమంజసం కాదని తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీ నారాయణ అన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకోసం, ప్రధానంగా తెలుగు మాట్లాడే వారికోసం ప్రత్యేక రాష్ట్రం ఉండాలని, ఆమరణ నిరాహార దీక్షతో ఆత్మ బలిదానం చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన అమరజీవి పొట్టి శ్రీరాములని ఆయన అన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో తెలుగు విశ్వ విద్యాలయం పేరును మార్చాలని నిర్ణయించటం సరికాదని, సురవరం ప్రతాప్‌రెడ్డి తెలంగాణకు అందించిన సేవలు చిరస్మరణీయమని, అందులో ఎలాంటి సందేహం లేదన్నారు.సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి కొండ్లె మల్లికార్జున్, కార్యనిర్వాహక కార్యదర్శి రేణుకుంట్ల గణేశ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

నూతన నియామకం

ఆర్కేపురం, ఆగస్టు 2 : తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ కమిటీ మహిళా విభాగం కార్యదర్శిగా విజయలక్ష్మి నియమితుయ్యారు. శుక్రవారం ఆర్కేపురంలో జరిగిన సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మునిపల్లె శ్రీనివాస్ విజయలక్ష్మికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మునిపల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న అన్ని ప్రాంతాలలోని అందరిని కలుపుకుని, సంఘ సేవా కార్యక్రమాలు చేస్తూ, సంఘాన్ని పటిష్టం చేయడానికి అన్ని చర్యలు చేపడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు కల్పవల్లి, గ్రేటర్ హైదరాబాద్ కోశాధికారి రఘునందన్ తదితరులు ఉన్నారు.

విజయలక్ష్మికి వినతి పత్రం అందజేస్తున్న శ్రీనివాస్

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆర్కేపురం, ఆగస్టు 2 : సిరిస్, ఎల్బీనగర్, పోస్ట్ ఆఫీస్, యాదవ్‌నగర్, వాంబే కాలనీ, గ్రీన్‌హిల్స్ కాలనీ, హరిపురి కాలనీ, రాక్‌హిల్స్, ఆటోనగర్ 11కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం ఈ దిగువ తెలిపిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్‌నగర్ విద్యుత్‌శాఖ డీఈ రామకృష్ణ తెలిపారు. సిరిస్ పరిధిలో ఉదయం 10:30 గంటల నుంచి 11:30 వరకు గణేశ్‌నగర్, సాయినగర్ కాలనీ, సరస్వతీనగర్, రాఘవ ఎన్‌క్లేవ్ పరిసర ప్రాంతాలు, ఎల్బీనగర్ పరిధిలో ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు అశోక్ వెంచర్, ఆగమయ్య కాలనీ, హైవే కాలనీ, సరస్వతీనగర్ పరిసర ప్రాంతాలు, పోస్ట్ ఆఫీస్ పరిధిలో కామేశ్వర్‌రావు కాలనీ, కుమ్మరి బస్తీ, త్రిమూర్తి కాలనీ, బాలాజీనగర్, పోస్ట్ ఆఫీస్, శ్రీనివాస కాలనీ, వెంకటేశ్వర కాలనీ రోడ్డు నెం. 1,2,4 ,6,7,9, న్యూ గాంధీ బొమ్మ, రామాలయం, బాపునగర్ రోడ్డు నెం.4 పరిసర ప్రాంతాలు, యాదవనగర్ పరిధిలో యాదవనగర్, హరిపురి కాలనీ, అల్కాపురి, సాయిబాబా దేవాలయం పరిసర ప్రాంతాలు, వాంబే కాలనీ పరిధిలో మధ్యాహ్నం 1:30 నుంచి 3 గంటల వరకు సౌంత్‌ఎండ్ పార్కు, సెవన్‌హిల్స్ కాలనీ, స్వాతిగార్డెన్, ద్వారకానగర్, ప్రెస్ కాలనీ పరిసర ప్రాంతాలు, గ్రీన్‌హిల్స్ కాలనీ పరిధిలో గ్రీన్‌హిల్స్ కాలనీ రోడ్డు నెం1, టూ 4, కృష్ణానగర్, ద్వారకానగర్ పరిసర ప్రాంతాలు, హరిపురి కాలనీ పరిధిలో ఎన్టీఆర్‌నగర్, సాయిబాబా కాలనీ, న్యూ హరిపురి, జనప్రియగార్డెన్, సాగర్‌హిల్స్, సాగర్ కాంప్లెక్స్, హరిపురి కాలనీ పరిసర ప్రాంతాలు, రాక్‌హిల్స్ ఫీడర్ పరిధిలో ఉదయం 3 గంటల నుంచి సాయంత్రం 4:30 వరకు జనప్రియా కాలనీ, రాక్‌టౌన్, నాగార్జున కాలనీ పరిసర ప్రాంతాలు, ఆటోనగర్ పరిధిలో లెక్చరర్ కాలనీ, శ్రీనివాస కాలనీ, సాయిబాబా దేవాలయం, సాయి పద్మావతి కాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని తెలిపారు.

ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలో..

సైదాబాద్: విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు గాను మరమ్మతు ల కారణంగా శనివారం ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డివిజన్ డీఈ హనుమంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఫర్హాత్ హాస్పిటల్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 11 :30 వరకు, 11కేవీ ఎస్బీఐ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 11: 20 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11కేవీ ఎ స్వీనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి 4: 30 వరకు, 11కేవీ జడ్జెస్ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఉదయం 10 గంటల నుంచి 11: 30 వరకు, 11కేవీ పల్టన్ ఫీడర్ పరిధిలో ఉదయం 11: 30 గంటల నుంచి మధ్యాహ్నం 1: 30 వరకు, 11కేవీ షా కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి 4:30 వరకు, 11కేవీ ముత్తుర్జా కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 11: 30 వరకు, 11కేవీ మూల్లాఖా చిల్లా ఫీడర్ పరిధిలో ఉదయం 11: 30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11కేవీ సాదత్ నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి 4: 30 గంటల వరకు, 11కేవీ డ్రైల్యాండ్, 11కేవీ మూన్ స్టార్ ఫీడర్ల పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 11: 30 వరకు, 11కేవీ నెహ్రూనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి 4:30 వరకు, 11కేవీ జవహర్‌పురా ఫీడర్ పరిధిలో ఉదయం 10 : 30 గంటల నుంచి 11 వరకు, 11కేవీ ఫతేషా ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 11:30 వరకు, 11కేవీ జమాల్ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12: 30 గంటల నుంచి 1 గంట వరకు, 11కేవీ మలక్‌పేట ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి 11 : 30 గంటల వరకు ఆయా ఫీడర్ల పరిధిలోని విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

జీఎస్ఐ ఎంప్లాయీస్ సంఘ్ రీజినల్ నూతన కమిటీ

మన్సూరాబాద్, ఆగస్టు 2: ఎల్బీనగర్, బండ్లగూడలోని జీఎస్ఐ కాంప్లెక్స్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో జీఎస్ఐ ఎంప్లాయీస్ సంఘ్ సౌథెర్న్ రీజినల్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా స్వామిగౌడ్, వైస్‌చైర్మన్లుగా సుబ్రహ్మణ్యం, లింగ్యా, దయానంద్, ఆనంద్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా పీసీ మాథ్యూస్, ఫైనాన్స్ సెక్రటరీగా సురేశ్, సహాయ ప్రధానకార్యదర్శులుగా సునీల్‌కుమార్, అమర్‌నాథ్, సురేశ్ బాబు, మేఘరాజ్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా మనోజ్‌కుమార్, ఊశయ్య, సయ్యద్ లియాఖత్ అలీ, రవికుమార్, కార్యవర్గసభ్యులుగా లావణ్య, జ్యోత్స్న, మాధవి, నవీన్‌కుమార్, రాజశేఖర్, ప్రకాశ్‌రావు, రమణయ్య, సిరాజుద్దీన్, రోషన్ ఖాడ్గీ, అభిమన్యుసింగ్, అశోక్, అభిషేక్‌లు నియమితులయ్యారు.

పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలి

కందుకూరు, ఆగస్టు 2 : పుట్టిన బిడ్డకు గంట లోపు ముర్రుపాలను తాగించాలని మండల పరిధిలోని కొత్తగూడ అంగన్‌వాడీ టీచర్ తల్లోజు సరస్వతి తెలిపారు. తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ తల్లి పాల వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అనుమానంతో భార్యను చంపిన భర్త

బడంగ్‌పేట, ఆగస్టు 2: అనుమానంతో భార్యను భర్త హత్య చేసిన సంఘటన మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ నాగరాజు కథనం ప్రకారం.. హస్తీనాపురం పరిధిలోని అగ్రికల్చర్ కాలనీలో ఉన్న ఉషోదయ రెసిడెన్సీ అపార్టు మెంటులో బొల్లారం రాజు భార్య జ్యోతి (33) కూతురుతో కలిసి నాలుగు సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్నారు. రాజు పెట్రోల్ బంక్‌లో సూపర్ వైజర్‌గా పనిచేస్తున్నాడు. భార్యపై ఉన్న అనుమానంతో ఇద్దరి మధ్యన తరుచూ గొడవలు జరిగేవి. గురువారం మధ్యాహ్నం ఇద్దరి మధ్యన గొడవ జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఇంట్లో ఉన్న ఇనుప చువ్వతో భార్య తలపై మోది హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయాన్ని స్థానికులు గురువారం పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. జ్యోతి తల్లి అలివేలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగరాజు తెలిపారు.

ఇండ్ల స్థలాల పొజిషన్‌ను చూపించాలి

కందుకూరు, ఆగస్టు 2 : ప్రభుత్వం పేదల లకు ఇచ్చిన ఇండ్ల స్థలాల పొజిషన్‌ను చూ పించాలని సీపీఎం మండల కార్యదర్శి శ్రీనివాస్ కోరారు. శుక్రవారం ఆర్డీవో కార్యాల యం ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం ఆర్డీవో సూరజ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు అద్దె భవనాల్లో ఉంటున్నారని ప్రభుత్వం తక్షణమే స్పందించి 788 సర్వే నంబర్ లోని 60 గజాల చొప్పున 200 మందికి ఇండ్ల స్థలాల పొజిషన్‌ను చూయించాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామన్నారు.

మందకృష్ణ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

ఐఎస్‌సదన్ చౌరస్తాలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మహేశ్‌కుమార్

సైదాబాద్, ఆగస్టు 2 : ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పిస్తూ సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వటంపై శుక్రవారం ఐఎస్ సదన్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ యాకుత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి రెడ్డపాక శరత్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీస్ రాష్ట్ర నాయకుడు ఏర్పుల విష్ణుమాదిగ మాట్లాడుతూ మంద కృష్ణమాదిగకు, పోరాటంలో అమరులైన వీరుల త్యాగాన్ని మాదిగ సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు.ఎమ్మార్పీఎస్ చంద్రయ్యహట్స్ నాయకులు భూమయ్యమాదిగ, నాయకులు మంద ఆంజనేయులు, నాయిని యాదయ్య, సీనియర్ నాయకులు పంది రమేశ్ , డివిజన్ అధ్యక్షులు బోడ్డు ఈశ్వర్ , శ్రీనివాస్ మాదిగ, కేశపాక మునీశ్ , రాజు , వెంకట్‌స్వామి , కొక్కొండ యాదయ్య,రామ చంద్ర , దార్ల యాదగిరి పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం..

ఎల్బీనగర్: ఎస్సీ వర్గీకరణకు అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు వెలువరించిన సందర్భంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో ఎల్బీనగర్ పరిధిలోని కొత్తపేట డివిజన్ రాజీవ్‌గాంధీనగర్‌లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జోగు రాములు, జీడి నర్సింహ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి రుద్రాల స్వామి, కిషన్, భిక్షపతి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి..

కందుకూరు: ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్‌కు సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడంతో మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, మంద క్రిష్ణ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ప్రభాకర్, మస్కు బాబు, మహేశ్, తిరుమలేశ్,బాబురావు, యాదగిరి, శ్రీశైలం, మల్లేశ్, మహేందర్, గణేశ్, సురేందర్,వెంకటేశ్ గౌడ్,నర్సింహగౌడ్,మైసయ్య మైసమ్మ, రణమ్మ పాల్గొన్నారు.

మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహ, కొమ్మగాల్ల జంగయ్య, నర్సింహ, జంగయ్య, రవి, బీఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకులు రామాంజనేయులు, నవీన్, నర్సింహ, అశోక్ పూల దండలు వేసి సంబురాలు చేసుకున్నారు.

మూసారాంబాగ్ చౌరస్తాలో..

మలక్‌పేట: మాదిగ ఉప కులాల వర్గీకరణ సమర్థనీయమేనని, మాదిగ ఉప కులాల వర్గీకరణ చేపట్టే అధికారం రాష్ట్రాలకు ఉందని ఎస్సీ వర్గీకరణపై దేశ సర్వోన్నత న్యాయ స్థానం ఇచ్చిన తీర్పు దళితజాతి అభ్యున్నతికి ఎంతో దోహదపడుతుందని తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్స్ అసోసియేషన్(టీఎస్ఎస్ఏ) వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ల మహేశ్‌కుమార్ అన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును హర్షిస్తూ శుక్రవారం మూసారాంబాగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలవేసి నివాళులర్పించారు. తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గందమల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గార సతీశ్, కార్య నిర్వాహక అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మొగిలిపాక నవీన్, శేఖర్, సతీశ్, రాజు, భాస్కర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

ఎల్బీనగర్, ఆగస్టు 2 : టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. అన్ని సర్కిళ్లల్లో రోడ్డు ఆక్రమణలను తొలగిస్తున్న అధికారులు డివిజన్లలో ఫిర్యాదులు వచ్చిన నిర్మాణాలను కూడా కూల్చివేస్తున్నారు. మన్సూరాబాద్ డివిజన్‌లో ఓ నిర్మాణాన్ని ఫిర్యాదు అందుకున్న అధికారులు కూల్చివేశారు. చాలా ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందుతున్న టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు అమ్యామ్యాలకు అలవాటు పడి నిర్మాణాలను కూల్చివేయడంలో మాత్రం చిత్తశుద్ధి చూపించడంలేదని పలువరు ఆరోపిస్తున్నారు., అయితే తమకు అందే ఫిర్యాదుల్లో కొన్నింటిపై మాత్రం ఎక్కడ లేని విధంగా చొరవ తీసుకుని మరీ కూల్చివేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎలాంటి డీవీయేషన్ లేకుండా, అనుమతులకు మించి అక్రమంగా నిర్మాణాలను చేస్తున్నా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు చోద్యం చూస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సంస్థ అభివృద్ధి కోసం ఉద్యోగులు పాటుపడాలి

మన్సూరాబాద్, ఆగస్టు 2: సంస్థ అభివృద్ధి కోసం ఉద్యోగులు పాటు పడాలని జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సౌథెర్న్ రీజియన్ ఏడీజీ, హెచ్‌ఓడీ ఎస్‌టీ పట్‌బాజీ అన్నారు. జీఎస్ఐ ఎంప్లాయీస్ సంఘ్ 5వ ఆల్ ఇండియా కాన్ఫరెన్స్ సమావేశాలు శుక్రవారం ఎల్బీనగర్, నాగోల్, బండ్లగూడలోని జీఎస్ఐ కాంప్లెక్స్ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎస్‌టీ పట్‌బాజీ మాట్లాడుతూ జీఎస్ఐ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం జీఎస్ఐ ఎంప్లాయిస్ సంఘ్ పలు తీర్మానాలు చేసింది. ఉద్యోగుల న్యూ పెన్షన్ విధానం నుంచి ఓల్డ్ పెన్షన్‌కు మార్చాలని, 8వ పే కమీషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని, ఓల్డ్ ఆర్ఆర్ స్థానంలో న్యూ ఆర్ఆర్‌ను అమలు చేయాలని, జీఎస్ఐ ఉద్యోగుల క్యాడర్‌ను రివైవ్ నిర్వహించాలని తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవరావు, రామిరెడ్డి, సుధాకర్‌రావు, చక్రేశ్వర్, రామ్మోహన్, మధిర సత్యనారాయణ పాల్గొన్నారు.



పట్‌బాజీకి బొకేను అందజేస్తున్న ఎంప్లాయీస్ సంఘ్ ప్రతినిధులు

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

వనస్థలిపురం:లారీ బైక్‌ను ఢీ కొట్టిన సంఘటనలో మహిళ మృతి చెందగా మరో ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం. ఒడిశాకు చెందిన సావిత్రి బెహ్రా(45) విజయశ్రీ కాలనీలో నివాసముంటుంది. శుక్రవారం మధ్యా హ్నం తమ బంధువులైన సంజు బెహ్రా, అలెక్య ప్రసాద్‌లతో కలిసి బైక్‌పై వెళ్తుంది, ఆటోనగర్ హరిణ వనస్థలి పార్కు సమీపంలోకి రాగానే వెనుకనుంచి వేగంగా వచ్చిన లారీ బైక్‌ను ఢీకొట్టింది. సావిత్రి అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

IN THE HIGH COURT OF JUDICATURE FOR THE STATE OF TELANGANA AT HYDERABAD

CMA NO.233 OF 2023
Against
I.A No.30 of 20233
IN
O.S No.69 of 2022

Between:
Kunduru Ramesh Reddy, S/o Late K Venkatram Reddy, Age 62 years Occ: Business, R/o. W11 Kribh West End Villas, Prabhupada Township, Masjid Banda, Kondapur Telangana - 500084
....Appellant

AND

Depa Vamshidhar Reddy, S/o Malla Reddy, R/o. Plot. No.501, Flat No.302, Opp: Lane to Marvel Children Hospital, Sreepuram Colony, B.N Reddy Colony, Vanastalipuram, Ranga Reddy District – 500079
...Respondents

Please take notice that the Appellants herein filed CMA No.233 of 2023 before the Hon'ble High Court against the Order dated 11.01.2023 passed in I.A No.30 of 2022 in OS No.69 of 2022 on the file of learned I Additional District and Sessions Judge at Suryapet.

The Hon'ble High Court was pleased to permit the Counsel for the Petitioner to take out Substitute Service to the respondent herein vide orders passed in I.A No.2 of 2023 dated 09.11.2023.

Kindly cause appearance before the Hon'ble High Court for the State of Telangana, either in person or through an Advocate in the C.M.A No.233 OF 2023 in the interest of Justice, failing which the matter will be determined in your absence.

N. V. SUMANTH
Advocate
Indus Law Firm